ADFACTORS PR
Knowledge-driven communications

| Published Date: | 3 Aug 2018 | Publication: | Andhra Jyoti (Telugu) |
|---|---|---|---|
| Edition: | Hyderabad | Page No: | 20 |
| MAV/CCM: | 45136/16.12 | Circulation: | 110982 |

# 'టీసీఎస్ఐటీవిజ్'లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

సాంకేతిక నైపుణ్యం-ఆవశ్యకతపై అవగాహన మెరుగుపర్చడమే లక్ష్యంగా నిర్వహించిన టీసీఎస్ఐటీవిజ్ హైదరాబాద్ ప్రాంత పోటీలు ముగిశాయి. బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్‌లో చేపట్టిన కార్యక్రమంలో నగరంలోని వెయ్యికిపైగా పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రాంతీయ దశ ఫైనల్స్‌లో ఐదు రౌండ్లుగా జరిగిన క్విజ్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వస్తల్ గార్గ్, జాయ్‌దీప్ కె.భట్టాచార్య బృందం విజేతగా, ఎండీపీవీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన కె.ధనుష్, లక్ష్యసిద్ధి బృందం రన్నరప్‌గా నిలిచింది. విజేతలు నేషనల్ ఫైనల్స్‌లో హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ తలపడనున్నారు. గౌరవ అతిథిగా హాజరైన హైదరాబాద్ రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి టీసీఎస్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్, రీజనల్ హెడ్ రాజన్న విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



బహుమతి అందుకుంటున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

- ఆంధ్రజ్యోతి, హైదరాబాద్‌సిటీ